క్లుప్తంగా

పోలీసు స్టేషన్ తనిఖీ

యాదమరి: మండలంలోని జోడిచింతల వద్ద ఉన్న పోలీసు స్టేషన్‌ను చిత్తూరు వెస్ట్ సీఐ రవి శంకర్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. మధ్యాహ్నం సీఐ పోలీసు స్టేషన్ చేరుకున్నారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. మండలం తమిళనాడు సరిహద్దులో ఉండడంతో వాహనాలను తనిఖీ చేయాలన్నారు. మండల పరిధిలో ఎక్కడైనా కర్ణాటక మద్యం, సారా విక్రయించిన, కోళ్ల పందాలు ఆడించిన వెంటనే వారిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మునస్వామి, సిబ్బంది ఉన్నారు.

గుడిపాల ఎస్ఐగా రామమోహన్



గుడిపాల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐగా రామమోహన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం నుంచి రామమోహన్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా 9440796712కు కాల్ చేయాలని కోరారు.

10 నుంచి తిరువడి సన్నిధి ఉత్సవం

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో కార్తీక మాసం చివరి ఆదివారమైన ఈనెల 10వ తేదీన తిరువడి సన్నిధి ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామివారి మూలవర్లకు తిరుమంజనం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఉభయ నాంచారుల సమేత శ్రీగోవిందరాజస్వామి వారి ఉత్సవమూర్తులను ఆంజనేయస్వామి సన్నిధికి వేంచేపు చేయనున్నారు. అక్కడ ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించనున్నారు. అదే ప్రాంతంలో ఆస్థానం చేసిన అనంతరం ఉభయనాంచారులతో కూడిన శ్రీగోవిందరాజస్వామివారు, శ్రీఆంజనేయస్వామివారి ఉత్సవ మూర్తులను ఆలయ మాడవీధుల్లో ఊరేగింపుగా శ్రీగోవిందరాజస్వామి ఆలయానికి వేంచేపు చేయడంతో ఈ తిరువడి సన్నిధి ఉత్సవం పరిసమాప్తం కానుంది.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ రుక్మిణి

యాదమరి: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఎంఈఓ రుక్మిణి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శరీరానికి మాత్రమే అంగవైకల్యం అని మనసుకు కాదని, బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో యాదమరి ఉన్నత పాఠశాల హెచ్ఎం గిరిరాజ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

17న చిత్తూరులో కార్తీక వన మహోత్సవం

పలమనేరు: జిల్లా గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న ఆదివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించ తలపెట్టిన కార్తీకవన మహోత్సవాన్ని జిల్లాలోని గాండ్ల కులస్తులు జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు భూపేష్ గోపీనాథ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద దీనికి సంబంధించిన పోస్టర్లను సంఘ నేతలు గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. కులసభ్యుల మధ్య ఐకత్యకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. సమావేశంలో సంఘ జిల్లా నేతలు టీకే షణ్ముగం, గిరి పాల్గొన్నారు.



చిత్తూరు: జెండాను ఆవిష్కరిస్తున్న మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



బంగారుపాళెం: ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



ఐరాల: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి

సంక్షేమ పథకాల్లో మహిళలకే ప్రాధాన్యం

- చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేల స్పష్టీకరణ
- ముమ్మరంగా సాగుతున్న వై ఏపీ నీడ్స్ జగన్
- బోర్డులు, జెండాల ఆవిష్కరణ

చిత్తూరు కార్పొరేషన్: సంక్షేమ పథకాల అమలులో మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గుర్తుచేశారు. నగరంలోని గూల్ప్సింగ్‌పేట, కన్నయ్య నాయుడుకాలనీ డివిజన్లలో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత సచివాలయాల్లో సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డును, కూడళ్లలో వైఎస్సార్‌సీపీ జెండాలను ఆవిష్కరించారు. నవరత్న పథకాలన్నీ మహిళల పేరునే అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి మారాలంటే మహిళలతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ క్రమంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చిన జగనన్నను 2024 ఎన్నికల్లో తిరిగి ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్, నగర సచివాలయ కన్వీనర్ కిరణ్, కార్పొరేటర్లు ఆలీ, పూర్ణ, నాయకులు రమణ, అప్పు, అల్తాఫ్, మున్నా, తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వం మళ్లీ రావాలి

గుడిపాల: పేదలకు మంచి చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. గురువారం బసవాపల్లె సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సాయి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్‌నాయుడు, మణి, దావిద్, సైమాన్, డానియల్, సునీలాలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

బంగారుపాళెం: రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జగనన్నను మరోసారి గెలిపించుకోవాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పిలుపునిచ్చారు. మండలంలోని నలగాంపల్లె సచివాలయంలో గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏ రాష్ట్రంలోనూ చేపట్టని విధంగా ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలతో జగనన్న ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్, కో-ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ అహ్మద్, జిల్లా పార్టీ కార్యదర్శులు రఘుపతిరాజు, చందు, లోకేష్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ దుర్గాప్రసాద్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ఐరాల: పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. మండలంలోని పుల్లూరు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురువేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మునిరత్నం, మండల సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, పార్టీ నేతలు సూరిరెడ్డి, లోకనాథ్‌రెడ్డి, హరి, జ్యోతి, యుగంధర్, ఎంపీడీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనే ముఖ్యమంత్రిగా ఉండాలి

యాదమరి: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలని జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లె, 155 కమ్మపల్లె గ్రామ సచివాలయాల వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ పరిధిలో గ్రామీణ ప్రజలు ప్రభుత్వం నుంచి ఎంత లబ్ధి పొందారో వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ మైనారటీ సభ్యులు కబీర్, మండల వైస్ ఎంపీపీలు హరనారాయణ రెడ్డి, రవీంద్రబాబు, తులసీ రెడ్డి, పెరుమాళ్ల తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విప్లవాత్మక పాలన

తవణంపల్లె: సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా విప్లవాత్మకమైన పాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు సి.హరిరెడ్డి తెలిపారు. మండలంలోని జొన్నగురకల సచివాలయంలో పథకాల బోర్డును, వెంకటాపురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్‌కలాంఆజాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రవి రెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, విక్కీరెడ్డి, కోదండ, మురుగన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.









గుడిపాల: ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, బంగారుపాళెం: బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, యాదమరి: సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి, తవణంపల్లె: వెంకటాపురంలో జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

తవణంపల్లె: కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన అవసరమని తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని జొన్నగురకల, నలిశెట్టిపల్లె సచివాలయాల్లో గురువారం వికసిత్ భారత్ యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు పలు పథకాలను అందిస్తోందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికి అందేలా చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. అనంతరం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి మోహన్‌వేలు, వ్యవసాయాధికారి ప్రవీణ్, హౌసింగ్ ఏఈ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న అధికారులు

నా కుమార్తె ఆచూకీ తెలుసుకోండి

చిత్తూరు రూరల్: నా కుమార్తె ఈ నెల 2న అదృశ్యమైందని ఆచూకీ తెలపండి అని జీడీ నెల్లూరు మండలం వేపంజేరి గ్రామానికి చెందిన చిన్నయ్యరెడ్డి కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డిగ్రీ పూర్తి చేసిన తన కుమార్తె ఈ నెల 2వతేదీ రాత్రి నుంచి కనిపించడం లేదన్నారు. అదే గ్రామానికి చెందిన యువకుడు బలవంతంగా కారులో ఎక్కించుకుని పరారయ్యాడని తెలిపారు. ఇప్పటివరకూ రాలేదని, ఆచూకీ తెలుసుకుని తిరిగి తమకు అప్పగించేలా అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

చిత్తూరు అర్బన్: ఓటు హక్కు నమోదు, ఆవశ్యకత అంశాలపై చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వార్డు సభల ద్వారా, కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సంబంధిత సూపర్‌వైజర్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పీవీకేఎన్ కళాశాలలో గురువారం ఓటు హక్కు నమోదుపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. 18 ఏళ్లు పూర్తయిన వారు ఓటు ఎందుకు నమోదు చేసుకోవాలి? ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఆవశ్యకత? తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వార్డు సభల్లో ఓటు హక్కు నమోదు, సవరణల అంశాల పైన స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, కళాశాల ప్రిన్సిపల్ జీవన జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ మీరా సాహెబ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీలను పర్యవేక్షిస్తున్న సహాయ కమిషనర్

గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు

ఐరాల: పల్లె ప్రాంత ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత అన్నారు. మండలంలోని ఇరువారంపల్లెలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో 90 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేశారు. ఇళ్లకే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని మందులు అందజేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. డాక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగులు శీతకాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాల శుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ జీవకళ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

గుడిపాల: మండలంలోని గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ సంధ్య అన్నారు. వసంతాపురం వైఎస్సార్ క్లినిక్‌లో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గతంలో వైద్యం కోసం మండల కేంద్రాలకు రావాల్సి వచ్చేది. ప్రస్తుతం గ్రామంలోకి వైద్యసేవలు తీసుకువచ్చినట్లు వివరించారు. అనంతరం షుగర్, బీపీ, గర్భిణులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జబుసెల్వి, చంద్ర, ఉమామహేశ్వరి, సుజిమ పాల్గొన్నారు.





ఐరాల: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూర్ణలత, గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో వైద్యులు

ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన



గుడిపాల: ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్



యాదమరి: ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు



తవణంపల్లె: అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి

గుడిపాల: మండలంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పలు పోలింగ్ బూత్‌ల్లో గురువారం ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఓటువేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈవీఎం యంత్రాల్లో ఎలా ఓటు వేయాలో ప్రజలకు వివరించారు. ఆసక్తి ఉన్న ఓటర్లు వచ్చి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ కల్యాణి, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సిబ్బంది కిరణ్ పాల్గొన్నారు.

ఓటు ఎలా వేయాలి?

యాదమరి: మండలంలోని పలు గ్రామాల్లో ఈవీఎంలపై ఓటర్లకు తహసీల్దార్ హనుమంతు అవగాహన కల్పించారు. ఈవీఎంలలో తమ ఓటును ఎలా వేయాలో అనే విషయాన్ని వివరించారు. మండలంలోని కుక్కలపల్లె, మోర్దానపల్లె, 180 మజరా కొత్తపల్లె గ్రామాల్లో ఓటర్లుకు రెవెన్యూ అధికారులతో వెళ్లి ఈవీఎంపై ఓటు ఎలా ఉపయోగించాలో వివరించారు. వారితో ఓటు వేయించారు. అలాగే ఓటు వేసిన వెంటనే ఎవ్వరికి ఓటు వేశామనే విషయంపై వీవీ ప్యాడ్స్‌లో చూపించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ శుక్రవారం కొనాపల్లె సచివాలయ పరిధిలోని గ్రామాల్లోని ఓటర్లకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన

తవణంపల్లె: ఓటర్లు ఈవీఎంలపై ఎలా ఓటు వేయాలో తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి అవగాహన కల్పించారు. కొత్తగా నమోదైన ఓటర్లు ఈవీఎంలో తమ ఓటు హక్కు ఎలా వినియోగించేకోవాలో ఓటు వేసి చూపించారు. కార్యక్రమంలో భూ రీసర్వే డీటీ వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

పలమనేరు: ప్రజాస్వామ్యంలో ఓటే ఒక బలమైన ఆయుధమని, 18 ఏళ్లు నిండిన వారు ఓటర్లుగా నమోదై ఓటుహక్కును వినియోగించుకోవాలని పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటరు నమోదుపై గురువారం స్థానిక రెవెన్యూశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించింది. నోటిఫికేషన్ వెలువడే వరకు ఓటరుగా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

రోజుకో వంటకం..ఎంతో రుచికరం

పాదయాత్రలో పేద విద్యార్థుల ఆకలిని గమనించిన వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారు. జగనన్న గోరుముద్ద పేరుతో మెనూ రూపొందించి నిత్యం వారికి అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ గోరుముద్ద పథకం అమలుపై మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులు ఇష్టంగా తింటున్నారు. ఇలా రోజుకో వంటకంతో రుచికరమైన భోజనం అందిస్తున్న గోరుముద్ద పథకంపై ప్రత్యేక కథనం.

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం
- అదనంగా రాగి జావ
- జగనన్న గోరుముద్ద పథకానికి ప్రశంస

పూతలపట్టు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాలతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని జగనన్న గోరుముద్ద పేరుతో ప్రభుత్వం అందిస్తోంది. గత టీడీపీ హయాంలో నాసిరకమైన వంటకాలతో అరకొరగా మధ్యాహ్న భోజనం పెట్టేవారు. దీన్ని తినేందుకు విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూసే వారు కాదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పరిస్థితులు మారాయి. ఎప్పటికప్పుడు విద్యా కమిటీ అభిప్రాయాలను విద్యాశాఖ సేకరించి, రోజుకో వంటకంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. రోజు ఉపాధ్యాయులు వెళ్లి ఆహార పదార్థాలను పరిశీలించిన తర్వాత విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్నారు. గతంలో వంట ఏజెన్సీల నిర్వాహకులు నెలకు మూడు సార్లు కోడిగుడ్డు సరఫరా చేసేవారు. వాటిలో కొన్ని చెడిపోయేవి. విద్యార్థులు తినేందుకు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం ప్రభుత్వం వారంలో నాలుగు సార్లు విద్యార్థులకు కోడిగుడ్లు అందించాలని ఆదేశాలిచ్చింది. దాని ప్రకారం విద్యార్థులకు వారానికి నాలుగు సార్లు గుడ్డును అందజేస్తున్నారు. ఏ వారంలో సరఫరా అయిన గుడ్డును అదే వారంలో ఉపయోగించేలా వాటిపై గుర్తులను వేస్తున్నారు. ఇలా విద్యార్థులకు ఐదు గుడ్లను అందిస్తోంది. ఇలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం చేసే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.



పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

ఇష్టంగా తింటున్నారు

ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు అత్యధిక మంది పేదలే కావడంతో వారి ఇంటి వద్ద సమయానికి మంచి భోజనం దొరకని పరిస్థితులు ఉన్నాయి. వీరిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రోజుకో వంటకంతో మెనూ రూపొందించింది. ఆ మెనూ ప్రకారం నిత్యం రుచికరమైన, నాణ్యమైన భోజ నాన్ని అందించేలా చర్యలు చేపట్టింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా ఎంతో ఇష్టంగా ఈ భోజనం తింటున్నారు. దీంతో పిల్లలను బడికి పంపేందుకు తల్లిదండ్రులు కూడా సుము ఖత వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనాన్ని సచివాలయ సంక్షేమ సహాయకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

75 పాఠశాలల్లో గోరుముద్ద అమలు

మండలంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో కలిపి మొత్తం 75 ఉన్నాయి. వీటన్నింటిలో జగనన్న గోరుముద్ద పథకం అమలవుతోంది. అందులో 3,332 మంది చదువుతున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 1,415 మంది, ఉన్నత, గురుకుల పాఠశా లలో 1,917 మంది చదువుతున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థికి రూ.5.45, ఉన్నత పాఠశాల విద్యార్థికి రూ.8.17 ఇస్తున్నారు. దీంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులే హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రుచికరంగా మధ్యాహ్నం భోజనం అందించడంతో విద్యార్థులందరూ పాఠశాలలోనే తింటున్నారు.



మధ్యాహ్న భోజనం మెనూ

సోమవారం: కారం పొంగల్, ఉడికించిన గుడ్డు, కూరగాయల పలావ్, చిక్కీ
మంగళవారం: పులిహోర, టమాటా పచ్చడి, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు, రాగిజావ
బుధవారం: వెజిటబుల్ బిర్యానీ, ఆలూ కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ
గురువారం: నిమ్మకాయ పులిహోర, ఉడికించినగుడ్డు, రాగిజావ
శుక్రవారం: ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ
శనివారం: తీపి పొంగల్, పప్పు, రసం, రాగిజావ

రుచికరంగా వండుతున్నారు



నేను రోజూ ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం తింటున్నాను. వారానికి ఐదు రోజులు కోడిగుడ్లు ఇస్తున్నారు. రోజుకో కూర వండి భోజనం పెడుతున్నారు. గతంలో స్కూల్‌లో భోజనం తినాలపించేది కాదు. ఇప్పుడు ఇంటి దగ్గర కంటే బడిలోనే రుచికరంగా భోజనం వండి పెడుతున్నారు. మా అమ్మానాన్నలు కూడా సంతోషంగా బడికి పంపిస్తున్నారు.

– నిషిత, 8వ తరగతి, పూతలపట్టు

ప్రభుత్వ ఆదేశాల మేరకు..



ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నాం. పాఠశాలలో విద్యార్థుల కంటే ముందుగా ఉపాధ్యాయులు వెళ్లి భోజనం రుచిచూసి, లోటుపాట్లు ఉన్నట్లతై వెంటనే తెలియజేస్తారు. రోజూ ఒక తరగతి చొప్పున విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన రుచిని అడిగి తెలుసుకుంటాను. వంట ఏజెన్సీలు నిర్లక్ష్యం చేస్తే వేరొకరిని నియమిస్తాం.

–విశ్వనాథరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, జెడ్పీహెచ్ఎస్, పూతలపట్టు